పల్లవి: అమ్మ అన్నది ఒక కమ్మని మాట .

అది ఎన్నెన్నో తెలియని మమతల మూట ..మమతల మూట !!\2\

దేవుడే లేదనే మనిషున్నాడు ..అమ్మే లేదనువాడు అసలే లేదు ..

దేవుడే లేదనే మనిషున్నాడు ..అమ్మే లేదనువాడు అసలే లేదు

తల్లి ప్రేమ నోచుకున్న కొడుకే కొడుకు ..తల్లి ప్రేమ నోచుకున్న కొడుకే కొడుకు .

ఆ తల్లి సేవ చేసుకునే బ్రతుకే బ్రతుకు ..\పల్లవి\

అమ్మంటే అంతులేని సొమ్మురా ..అది ఏనాటికి తరగని భాగ్యమ్మురా ..

అమ్మ మనసు అమృతమే చిందురా \2\

అమ్మ ఒడిలోనే స్వర్గమే ఉందిరా ..ఉందిరా ..\పల్లవి\

అంగడిలో దొరకనిది అమ్మ ఒక్కటే ..అందరికి ఇలవేలుపు అమ్మ ఒక్కటే ..

అంగడిలో దొరకనిది అమ్మ ఒక్కటే ..అందరికి ఇలవేలుపు అమ్మ ఒక్కటే ..

అమ్మ ఉన్న ఇంటిలో లేనిది ఏది ? అమ్మ ఉన్న ఇంటిలో లేనిది ఏది ?

అమ్మ అనురాగం ఇక నుంచి నిది నాది !!\పల్లవి\



Contributed By: Rama subramanyam Hariharan

www.telugulyrics.org